# ప్రభువు రాత్రి భోజనమునకు సిద్ధపడు నిమిత్తము బహిరంగముగా పాపములనొప్పుకొను ఆరాధనక్రమము

ఈ యారాధన క్రమము సాయంతనారాధన వంటిది. పరిశుద్ధ ప్రభురాత్రి భోజనమునకు పూర్వపు శుక్రవారము లేక శనివారము సాయంకాలమున ఇది జరుపవచ్చును. సంస్కారము పుచ్చుకొను నుద్దేశించు వారందరు దీనికి హాజరుకావలయును.

పాపపు టొప్పుదల ఆరాధన ఉదయమున ముఖ్యారాధనకు ముందుగా జరుపవలసియున యెడల దీనిని ("తండ్రియొక్కయు, కుమారునియొక్కయు, పరిశుద్ధాత్మయొక్కయు నామమున") అను మాటలతో ఆరంభింపగా సభ 'ఆమేన్' అని చెప్పవలెను. అటు పిమ్మట బోధకుడు హెచ్చిరిక, పాపపుటొప్పుదల. పాపక్షమాపణ అనునవి జరిపి, క్రొత్తనిబంధన ఆశీర్వాదము చెప్పవలెను. అప్పుడు ఆరాధనను ఆ దినమున కైన ప్రవేశన గీతముతో ఆరంభింపవలెను.

పరిశుద్ధాత్మను వేడుకొను నొక కీర్తనగాని తగిన మరియొక కీర్తనగాని పాడవచ్చును.

సభలేచి ఈ దిగువ వచనము పాడవలెను. లేక చెప్పవలెను. దావీదు కీర్తన ముగియు వరకు సభ నిలువబడియే యుండవలెను.

**వచనము**

బో :- దేవా, నన్ను విడిపించుటకు త్వరగా రమ్ము.

సభ :-ప్రభువా! నా సహాయమునకు త్వరగా రమ్ము.

బో :- విరిగిన మనస్సే దేవుని కిష్టమైన బలులు.

సభ :-దేవా, విరిగి నలిగిన హృదయమును నీవు అలక్ష్యము చేయవు.

బో :- తండ్రికిని కుమారునికిని పరిశుద్ధాత్మకును,

సభ :-ఆదియందు ఇప్పుడు ఎల్లప్పుడు యుగయుగములందుండు నట్లు మహిమకలుగునుగాక, ఆమేన్.

**సంకీర్తనము**

***దా.కీ. 51:1 - 13, 15***

***(ప్రతి దావీదు కీర్తన ప్రత్యేక దేవుని స్తుతితో ముగియవలెను)***

దేవా! నీకృప చొప్పున నన్ను కరుణించుము! నీ వాత్సల్య బహుళ్యము చొప్పున నా చతిక్రమములను తుడిచివేయుము.

నాదోషము పోవునట్లు నన్ను బాగుగా కడుగుము! నా పాపము పోవునట్లు నన్ను పవిత్రపరచుము.

నా యతిక్రమములు నాకు తెలిసేయున్నవి ! నాపాప మెల్లప్పుడు నాయెదుట నున్నది.

నీకు కేవలము నీకు విరోధముగా నేను పాపము చేసియున్నాను! నీదృష్టియెదుట నేను చెడుతనము చేసియున్నాను.

కావున ఆజ్ఞ నిచ్చునప్పుడు నీవు నీతిమంతుడవుగా నగపడుదువు! తీర్పు తీర్చునప్పుడు నిర్మలుడవుగా నగపడుదువు.

నేను పాపములో పుట్టనవాడను! పాపములోనే నాతల్లి నన్ను గర్భమున ధరించెను.
నీవు నాతంతరగమున సత్యము కోరుచున్నావు! అంతర్యములో నాకు జ్ఞానము   తెలియచేయుదువు.
నేను పవిత్రుడనగునట్లు హిస్సోపుతో నా పాపము పరిహరింపుము! హిమముకంటెను   తెల్లగా నుండనట్లు నీవు నున్న కడుగుము.
ఉత్సాహ సంతోషములు నాకు వినిపింపము! అపుడు నీవు విరిచిన యెముకలు  హర్షించును.
నీ పాపములకు విముఖుడవు కమ్ము! నా దోషములన్నిటిని తుడిచివేయుము.
దేవా! నాయందు శుద్ధహృదయము కలుగజేయుము! నాయంత రంగములో స్థిరమైన మనస్సును నూతనముగా పుట్టించుము.
నీ సన్నిధిలోనుండి నన్ను త్రోసివేయకుము! సమ్మతిగల మనస్సు కలుగజేసి నన్ను దృఢపరచుము.
నీ రక్షణానందము నాకు మరల పుట్టించుము! సమ్మతిగల మనస్సు కలుగజేసి నన్ను ధృడపరచుము.
అప్పుడు అతిక్రమములు చేయువారికి నీ త్రోవలను బోధించెదను! పాపులును నీతట్టు తిరుగుదురు.
ప్రభువా! నానోరు నీస్తుతిని ప్రచురపరచునట్లు! నా పెదవులను తెరువుము.

తండ్రికిని కుమారునికిని పరిశుద్ధాత్మకును! ఆదియందు ఇప్పుడు ఎల్లప్పుడు, యుగయుగములం దుండునట్లు! మహిమకలుగునుగాక. ఆమేన్.

***అంతట ఈ దిగువ నుదహరింపబడిన బైబిలు - పాఠములలో ఒక దానినిగాని   మరికొన్నిటిని గాని చదువవచ్చును.***

| | | | |
|---|---|---|---|
| నిర్గమ | 20:1-17 | మత్తయి | 5:21-29 |
| లేవీ | 19:1-4, 9-18 | మత్తయి | 11:25-30 |
| యెషయా | 1:11-18 | మార్కు | 12:28-31 |
| యెషయా | 57:14-21 | లూకా | 13:1-9 |
| యెషయా | 58:1-12 | లూకా | 13:1-9 |
| యెషయా | 59:1-21 | యోహాను | 13:1-17 |
| యిర్మియా | 5:20-31 | యోహాను | 20:19-23 |
| యిర్మియా | 7:1-14, 21-28 | రోమా | 2:1-23 |
| యిర్మియా | 17:5-10 | రోమా | 3:9-23 |
| యెహో | 18:12-32 | రోమా | 7:7-25 |
| యెహో | 18:12-32 | 2 కొరింథి | 11:23-29 |
| దాని | 9:4-9, 17-19 | 1యోహాను | 1:5-9 |
| మీకా | 66:6-8 | | |

*అంతట ఒక ప్రసంగము చేయవచ్చును.*

## కీర్తన

*(ముఖ్యారాధనకు ముందుగా ఈ క్రమము జరుపుచున్న యెడల ఇచ్చటనే హెచ్చరికతో ఆరభింవ చలెను.)*

*(అంతట సభ నిలువబడగా బోధకుడు ఈ దిగువనున్నట్లు హెచ్చరించవలెను)*

## హెచ్చరిక

మిక్కిలి ప్రియులారా, మనము మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క పరిశుద్ధ రాత్రి భోజన మునకు రావలెనని ఉద్దేశించుచున్నాము. కనుక పరిశుద్ధడైన పౌలు హెచ్చరించుచున్నట్లు మనల ను మనము శ్రద్ధతో పరీక్షించుకొనుట యుక్తమై యున్నది. ఎందుకనగా ఎవరు తమ పాపము లను వినయముగా ఒప్పుకొందురో, యెవరు నీతిని గూర్చి ఆకలి దప్పులుకలిగియుందురో, అ ట్టివారిని ముఖ్మముగా ఆదరించి బలపరుచటకై ఈ పరిశుద్ధ సంస్కారము నియమింపబడి యున్నది.

మనలను మనము ఇట్లు పరీక్షించుకొనిన యెడల మన నయందు పాపమును మరణమును తప్ప మరేదియు కనబడదు. వీనినుండి మనంతట మనమెంత మాత్రమును తప్పించుకొనలేము . కావున మన ప్రభువైన యేసుక్రీస్తు మనలను కనికరించిమనకు ప్రతిగా దేవుని పూర్ణచిత్తమును ధర్మశాస్త్రమును తాను నెరవేర్చుటకును, మనకొరకును విముక్తి కొరకును మరణము పొంది, మన పాపములవలన మనము పొందవలసిన దంతయు అనుభవించుటకును ఆయన మనుష్య డాయెను. మనము మరియెక్కువ దృఢముగ దీనిని నమ్మునట్లును, మన విశ్వాసమువలన బలప రుపబడి ఆయన చిత్తమునకు సంతోషపూర్వకముగా విధేయులగునట్లును తన రాత్రి భోజనము ను పరిశుద్ధసంస్కారమును నియమించెను. దీనియందు తన శరీరమును మనకాహారముగాను తన రక్తమును పానముగాను అనుగ్రహించుచున్నాడు.

కాబట్టి క్రీస్తుయొక్క మాటను దృఢముగా నమ్ముచు ఎవరు ఈ రొట్టెను తిని ఈ పాత్ర లోనిది త్రాగుదురో వారు క్రీస్తునందును, క్రీస్తువానియందును జీవించును. అతడు నిత్యజీవ ముగలవాడైయుందురు.

ఆయన మన అపరాధముల నిమిత్తము అప్పగింపబడి మనము నీతిమంతులముగా తీర్చబడుటకై సిలువ మరణము నొంది లేపబడెనను సత్యమును బయలు పరుచుచు ఆయన జ్ఞాపకార్థముగ దీనిని ఆచరింపవలెను. మరియు మనము దీనిని బట్టి ఆయనకు మిగుల హృదయపూర్వకములైన వందనములు చెల్లించచు మన సిలువ నెత్తుకొని ఆయనను వెంబడించి ఆయన మనలను ప్రేమించుచున్నట్లు ఆయన ఆజ్ఞప్రకారము మనమును ఒకరినొకరము

ప్రేమింపవలెను. ఎందుకనిన, ఈ ఒకే రొట్టెయందు పాలు పుచ్చుకొనుచు, ఈ ఒకే పాత్రలో నిది త్రాగుచున్నందున మన మందరము క్రీస్తునందు శరీరమైయున్నాము.

**ప్రార్థింతుము**

సర్వశక్తిగల దేవా, నీకు అందరి హృదయరహస్యములు కోరికలు స్పష్టముగ తెలిసేయున్నవి. దాచబడి మరుగైయుండునదేదియు లేదు. మేము నిన్ను పరిపూర్ణముగ ప్రేమించినీ పరిశుద్ధనామమును సరియైనరీతిని ఘనపరుచునట్లు మాహృదయాలోచనలను నీపరిశుద్ధాత్మావేశము వలన పవిత్రపరుచుమని నీ కుమారుడును మా ప్రభువునైన యేసుక్రీస్తుద్వారా నిన్ను వేడుకొనుచున్నాము. ఆమేన్.

అంతట బోధకుడు ఈ దిగువరీతిగా ఒప్పుదల నారంభింపవలెను.

**ఒప్పుదల**

హృదయమును పరిశోధించెడు సర్వశక్తిగల దేవుని సముఖమందు నేను మిమ్మును అడుగున దేమనగా :- మీరు స్వాభావికముగా పాపులనియు, చేయవలసిన మేలు చేయక చేయరాని కీడు చేయుచు తలంపువలనను మాట వలనను క్రియలవనను మీ రక్షకుడగు దేవునికి దుఃఖమును కోపమునున కలుగజేసితిరనియు, అందువలన ఆయన శిక్షావిధికి న్యాయముగా పాతులనియు, మీరు నిజముగా గ్రహించి దుఃఖించుచు ఒప్పుకొనుచున్నారా?

ఉత్తరము : ఒప్పుకొనుచున్నాను.

యేసుక్రీసక్తు పాపులను రక్షించుటకు ఈ లోకమునకు వచ్చెననియు ఆయన నామమందు విశ్వాసముంచు వారందరికి పాపపిరహారము కలుగుననియు నిశ్చయముగా నమ్ముచున్నారా?

ఉత్తరము : నమ్ముచున్నాను.

అలాగైతే మీరు సకల పాపములనుండి విముక్తి పొందవలెనని ఆసక్తితో కోరుచు, క్రీస్తుని మిత్తము మీ పాపములన క్షమించి సమస్త దుర్నీతినుండి మిమ్మును పవిత్రపరచుట పరలోకమందున్న మీతండ్రియొక్క దయగలచిత్తమనీ మీరురరూఢిగా నమ్ముచున్నారా?

ఉత్తరము : నమ్ముచున్నాను.

ఇంతటినుండి పరిశుద్ధాత్మకు విధేయులై సమస్త పాపమును ద్వేషించి, విడిచిపెట్టి, దేవుని సన్నధియందున్నట్లుగా జీవించుచు హృదయమునందును ప్రవర్తనయందును పవిత్రముగానుండుటకు దినదినము ప్రయత్నింపవలెనని నిశ్చయించుకొనుచున్నారా?

ఉత్తరము: నిశ్చయించుకొనుచున్నాను.

మనము వినయముగా (మోకరించి) దేవుని యెదుట పాపములనొప్పుకొని ప్రభువైన యేసుక్రీస్తు మూలమును మనకు క్షమాపణ దయచేయుమని ఆయనను వేడుకొందము.

అందరు :- ఓ దేవా! మాపరలోకపు తండ్రీ! నేను నీకు విరోధముగా అనేక విధవ ములైన ఘోరపాపములు చేసియున్నాను. నాపాపమును నేను సంపూర్ణముగా గ్రహించలేను గాని నీ కంతయు స్పష్టముగా తెలిసేయున్నది. నాబాహ్యజీవితములోను అంతరంగిక జీవితములోను లెక్కలేని ఘోరపాపములు చేసియున్నాని నీ యెదుట ఒప్పుకొనుచున్నాను. మరియు, నేనుపశ్చాత్తాపపడుచు నాదోషములను గురించి మనస్ఫూర్తిగా దుఃఖించుచు నీమితిలేని కృపనుబట్టి నన్నుకరుణించి నీకుమారుడును,మా ప్రభువునైన యేసుక్రీస్తు నిమిత్తమున నాపాపములను మన్నించి, కృపతో నాబలహీనతలను తొగింపుమని నిన్ను వేడుకొనుచున్నాను. ఆమేన్.

*(అంతట బోధకుడు (లేచి) పాపక్షమాపణ ప్రకటింపవలెను. సభ ఆశీర్దాము పొందువరకు మొకరించియే యుండవలెను.*

## పాపక్షమాపణ

పరలోకమందున్న మన తండ్రియైన సర్వశక్తిగల దేవుడు మనమందు కనికరముంచి తన ప్రియకుమారుడును మన ప్రభువునైన యేసుక్రీస్తు యొక్క శ్రమ మరణ పునరుత్థానములవలన మన పాపములన్నియు క్షమించుచున్నాడు. మరియు, క్రీస్తు ప్రభుని సంఘము యొక్క పరిచారకుడైన నేను ఆయన ఆజ్ఞనుబట్టి మీలో నిజముగా పశ్చాత్తాపపడి ఆయనయందు విశ్వాసముంచు వారందరి పాపములు సంపూర్ణముగా క్షమింపబడియున్నవని, తండ్రియొక్కయు కుమారినియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామమున నేను ప్రకటించుచున్నాను.

అయితే, ఆ అధికారమును బట్టియే పశ్చాత్తాపము లేని అవిశ్వాసులకు నేను తెలియజేయవలనదేమనగా- అట్టివారు నిజపశ్చాత్తాపపడని యెడల దేవుడు వారిపాపములను క్షమింపడు. మరియు, కృపాదినము అంతముకా ముందు తమ దుర్మార్గములనుండి ముళ్ళకొనకయు, నిజపశ్చాత్తాపము లేకయు క్రీస్తునందు విశ్వాసముంచకయున్న యెడల దేవుడు నిశ్చయముగా వారి దోషములను వారి మీదికి రప్పించును.

*(బోధకుడు మోకరింపగా అందరు కలిసి ప్రభువు నేర్పిన ప్రార్థన చెప్పవచ్చును.)*

## ప్రభువు నేర్పిన ప్రార్థన

పరలోకమందున్న మాతండ్రీ! నీ నామము పరిశుద్ధ పరచబడుగాక, నీరాజ్యమువచ్చుగాక , నీ చిత్తము పరలోకమండు నెరవేరుచున్నట్లు, భూమియందును నెరవేరునుగాక, మా అనుదిన ాహారము నేడు మాకు దయచేయుము. మాయెడల అపరాధములు చేసినవారిని మేము క్షమించి యున్న ప్రకారము మాయపరాధములను క్షమించుము. శోధనలోనికితేక దుష్టునినుండి

మమ్ములను తప్పించుము. రాజ్యమును శక్తియు మహిమయు నిరంతరము నీవియై యున్నవి. ఆమేన్.

*(బోధకుడు ఆ దనినమునకైన ప్రవేశనగీతము చదివిన పిదప ముఖ్యారాధన యధావిధిగ జరుప వలెను. లేదా క్రొత్తనిబంధన దీవెన చెప్పి: తర్వాత ఆ దినపు ప్రవేశనగీతముతో ముఖ్యారాధన లో ప్రవేశింపవచ్చును.)*

## ప్రభు రాత్రి భోజన సంస్కారము

*(ఈ పరిశుద్ధ సంస్కారము నాచరించు సమయమున కీర్తన పాడుచుండగా బోధకుడు వేదిక యొకద్దకు వెళ్ళి నిశ్శబ్దముగా ప్రార్థనచేసుకొని పాత్రపైని వస్త్రముతీసి పరిశుద్ధసంస్కారము నాచరించుటకు భక్తిపూర్వకముగ సిద్ధపడవలెను సభలేచి "దేవుని గొఱ్ఱెపిల్ల" అను గీతము ముగియువరకు నిలువబడియే యుండవలయును.)*

## ప్రారంభము

బో :- ప్రభువు మీతోనుండునుగాక. (రా- కీరవాణి తా- ఆది)

సభ :-మీ యాత్మతో నుండుగాక.

బో :- మా హృదయములను పైకెత్తుడి.

సభ :-ప్రభువుతట్టు మేమే వానిని ఎత్తుచున్నాము.

బో:- మనదేవుడైన ప్రభువునకు కృతజ్ఞతా స్తోత్రములు చెల్లింతము.

సభ:- అలాగునచేయుట తగినదియు సరియైనదియునై యున్నది.

బో:-ఓ ప్రభువా! పరిశుద్ధుడవైన తండ్రీ! సర్వశక్తిగల నిత్యుడవైన దేవా! మేము సర్వదా సర్వత్ర త నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుట నిజముగా తగినదియు సరియును హితమునై యున్నది .

*(ఇచ్చట ఆయా సమయముల కొరకు ఏర్పరుపబడిన ప్రారంభవాక్యములనున చెప్పవలెను.)*

## ప్రారంభవాక్యములు

## క్రీస్తురాక

లోకములోనికి నీకుమారుడైన యేసుక్రీస్తు రాకడవలన నీ భక్తులందరికి పరలోకరాజ్యము తెరచి యున్నావు. ఆయన రెండవ రాకడవలన మృతులపునరుత్థానమును రాబోవు లోకపు జీవమును తెచ్చెదవు. కాబట్టి దూతలతోను మొ॥

## క్రీస్తు జననము

మా కొరకు వాక్యము శరీరధారియైన మర్మమందు నీ మహిమను నూతనముగ బయలు పరచితివి గనుక నీ కుమారుని సర్వరూప మందున్న నిన్ను మేము చూచి, గోచరముకాని విషయ ంములను మేము ప్రేమించి వాటివలన ఆకర్షించబడగలము. కాబట్టి దూతలతోను మొ॥

**క్రీస్తు ప్రకటన (ఎఫిఫానియా) కాలము**

మా కొరకు నీ ఏకైక కుమారుని పంపినందుకును ఆయన యందు మానవుడుగా కనబ డి నీపూర్ణ మహిమను బయలు పరచి నందుకును నీకు స్తోత్రములు చెల్లించుచున్నాము. కాబట్టి దూతలతోను మొ॥

**క్రీస్తు శ్రమ కాలము**

దేనివలన మరణము కలిగెనో దానివలననే జీవము కలుగునట్టును, ఒకప్పుడు మ్రానిచేత జయించిన సాతాను మ్రానిచేతనే జయింపబడునట్లును సిలువ మ్రానిమీద మా ప్రభువైన యేస ంక్రీస్తుద్వారా మానవులకు రక్షణదయచేసినావు. కాబట్టి ఆయన ద్వారా దూతలోతను మొ॥

**క్రీస్తు పునరుత్థానము**

ముఖ్యముగా నీ కుమారుడును మా ప్రభువునైన యేసుక్రీస్తు యొక్క మహిమగల పునరు త్థానమును బట్టి నిన్ను స్తుతించుటకు బద్ధులమైయున్నాము. మా కొరకై అర్పింబడి లోక పాపమ ులను మోసికొనిపోయిన పస్కా గొఱ్ఱెపిల్ల ఆయనే. ఆయన తన మరణమువలన మరణమును నశింపజేసి తన పునరుత్థానమువలన మాకు నిత్య జీవమును దయచేసియున్నాడు. కాబట్టి దూ తలతోను మొ॥

**ఆరోహణ పండుగ**

మా ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా మా కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాము. ఆయన చనిపోయి లేచిన తరువాత తన శిష్యులందరికి బాహాటముటగా కనబడి తన దైవ స్వభావమునందు మము మ్మను పాలివారలనుగా జేయు నిమిత్తుము వారు చూచుచుండగా పరలోకమున కెక్కిపోయెను. కా బట్టి దూతలతోను మొ॥

**పరిశుద్ధాత్మరాక (పెంతెకోస్తె)**

నీ ప్రియకుమారుడుకును మా ప్రభువును రక్షకుడైన యేసుక్రీస్తుద్వారా మాకృతజ్ఞతాస్తుతు లు చెల్లించుచున్నాము. ఆయన పరలోకమున కెక్కి నీ కుడిచేతివైపున కూర్చుండి తాను వాగ్ధానమ ు చేసిన ప్రకారముగా ఏర్పరచుకొనిన శిష్యులమీద ఈ దినముననే పరిశుద్ధాత్మను కుమ్మరించెద ను. అందువలన సర్వలోకమును అత్యధికముగా ఆనందించుచున్నది. కాబట్టి దూతలతోను మొ। ।

## త్రిత్వకాలము

నీవు నీ ఏకైక కుమారునితోను పరిశుద్ధాత్మతోను ఏక దేవుడవును ఏక ప్రభుడవునై యుం న్నావు. నిజమైన దేవుడొక్కడేయని మేమొప్పుకొనుచు త్రిత్వమునందరొక్కడవుగాను ఉన్న నిన్ను ఆం రాధించుచున్నది. కాబట్టి దూతలతోను మొ॥

*(ప్రారంభవాక్యము ముగిసినవెంటే ఈ క్రింది వచనము చెప్పవలెను:)*

కాబట్టి దూతలతోను ప్రధానన దూతలోను పరలోక సైన్య సమూహములతోను నీ మహి మగల నామమును మేము కొనియాడి, ఘనపరచి సదా నిన్ను ఇట్లు స్తుతించుచున్నాము.

*(అంతట 'పరిశుద్ధుడు' అనుగీతము సభపాడవలెను లేక చెప్పవలెను.)*

## పరిశుద్ధుడు

*(రా - శంకారభరణమఉరి. తా - ఆది)*

అందరు : పరిశుద్ధుడా! పరిశుద్ధుడా !! పరిశుద్ధడా!!!సైన్యముల ప్రభువగుదేవా! ఆకాశమును, భూమియు నీమహిమతో నిండియున్నవి సర్వోన్నతమైన వానిలో హోసన్నా, ప్రభువు పేరట వచ్చువాడు స్తుతింపబడునుగాక,. సర్వోన్నతమైన వానిలో హోసన్నా.

## ప్రభువు నేర్పిన ప్రార్థన

బో :-పరలోకమందున్న మాతండ్రీ! నీనామము పరిశుద్ధ పరచబడునుగాక. నీరాజ్యము వచ్చుగాక. నీచిత్తము పంగిలోకమందు నెరవేరుచున్నట్లు భూమిచందును నెరవేరుగాక. మా అనుదినాహారము నేడు మాకు దయచేయుము. మా చెడల అపరాధములను చేసినవారిన మేము క్షమించియున్న ప్రకారము మా యపరాధములను క్షమించుము శోధనలోనికి తేక దుష్టునినుండి తప్పించుము. రాజ్యమును శక్తియు మహిమయు నిరంతరము నీవియై యున్నవి.

సభ :-ఆమేన్

నియమపు వాక్యములు (1కొరింథి 11:23-25)

బో :- (ఇచ్చుట బోధకుడు రొట్టెయున్న పళ్ళెమును తనచేతితో ఎత్తిపట్టుకుని) మన ప్రభువైన యేసుక్రీస్తు తాను అప్పగింపండి న రాత్రి రొట్టెను తీసికొని స్తోత్రముచేసి, దానిని విరిచి శిష్యులకిచ్చి, మీరు పుచ్చుకొని తినుడి ఇది మీకొరకియ్యబడు చున్న నాశరీరము. నన్ను జ్ఞాపకము చేసికొనుటకై దీనిని చేయుడి అని చెప్పెను.

బో :- (ఇచ్చట బోధకుడు పాత్రను తనచేతితో ఎత్తి పట్టుకొనవలెను) ఆ ప్రకారమే భోజనవైన పిమ్మట ఆయన పాత్రను తీసికొని స్తోత్రముచేసి, దాని వారికిచ్చి, దీనిలోనిది మీరందరు త్రాగుడి; ఇది పాప పరిహారము కలుగటకై మీ కొరకును అనేకుల కొరకును చిందింపబడుచున్న నా రక్తము వల్లనైన క్రొత్తనిబంధన, మీరు దీని త్రాగునప్పుడెల్ల నన్ను జ్ఞాపకము చేసుకొనుటకు దీని చేయుడని చెప్పెను.

బో :- ప్రభువు యొక్క సమాధానము ఎల్లప్పుడు మీతో ఉండునుగాక.

సభ :-ఆమేన్.

## దేవుని గొఱ్ఱెపిల్ల

***(రా. శంకరాభరణము. తా - ఆది)***

అందరు:-లోకపాపమును మోసికొనుపోవు దేవునిగొఱ్ఱెపిల్లవైన ఓ క్రీస్తూమమ్మునుకనికరింపుము.

లోకపాపమును మోసికొనుపోవు దేవుని గొఱ్ఱెపిల్లవైన ఓ క్రీస్తూమమ్మును కనికరింపుము.

లోకపాపమును మోసికొనుపోవు దేవుని గొఱ్ఱెపిల్లవైన ఓ క్రీస్తూ! నీసమాధానము మాకు దయచేయుము. ఆమేన్.

## పరిశుద్ధ సంస్కారాచారము

***(బోధకుడు రొట్టెనిచ్చునపుడిట్లు చెప్పవలెను.)***

పుచ్చుకొని తినుము: ఇది నీకొరకియ్యడిన క్రీస్తు శరీరము.

***(బోధకుడు పాత్రనిచ్చునపుడిట్లు చెప్పవలెను.)***

పుచ్చుకొని త్రాఉగము: ఇది నీపాపములకై చిందింపండిన క్రొత్తనిబంధన రక్తము.

***(రొట్టెను పాత్రను ఇచ్చిన పిమ్మట బోదకుడు యిట్లు చెప్పవలెను.)***

మన ప్రభువైన యేసుక్రీస్తు శరీరమును, ఆయనవెలలేదని రక్తమును మిమ్మును నిజమైన విశ్వాసమునందు బలపరచి నిత్యజీవము కలుగుటకై సంరక్షించును గాక, ఆమేన్.

***సమాధానముతో వెళ్ళుడి***

***అందరు: సెలవుగీతము (పాడవచ్చును. లూకా 2:29-32)***

***(రా-కాంభోజి. తా-త్రిపుట)***

1. నీ **సమాధానము** - నీ దాసుని కిప్పుడు - నాథా దేవా = ఇచ్చి
   నీ మాట చొప్పున - పోనిచ్చుచున్నావు - నాథా దేవా॥
2. అన్యులకు నిన్ను - బయలు పరచెడి - వెలుగుగాను = నీకు

అణగు ప్రజలైన – ఇశ్రాయేల్ వారికి – మహిమగాను ॥

3. నరులకైనీవు ఏర్పరచిన రక్షణణ్ – నాథా దేవా = ఇదిగో –
నాకండ్లు చూచి యా – నందించుచున్నవి – నాథా దేవా ॥

4. తండ్రికి సుతునికి – పరిశుద్ధాత్మకును – కలుగునుగాక = మహిమ–తరగక సదా
కాలం–యుగయుగములకును కలుగునామేన్ ॥

***(లేదా చెప్పవచ్చును)***

నాథా! ఇప్పుడు నీ మాటచొప్పున సమాధానముతో నీ దాసుని పోనిచ్చుచున్నావు. అన్యజనులకు నిన్ను బయలుపయచుటకు వెలుగునుగాను నీ ప్రజలైన ఇశ్రాయేలునకు మహిమగాను నీవు సకల ప్రజలయెదుట సిద్ధపరచిన నీ నరక్షణ నేను కన్నులార చూచితివి.

తండ్రికిని కుమారునికిని పరిశుద్ధాత్మకును, ఆదియందు, ఇప్పుడు, ఎల్లప్పుడు యుగయుగములందునట్టు మహిమ కలుగుగాక, ఆమేన్.

## వందనార్పణము

బో :– యెహోవా దయాళుడు, ఆయనకు కృతజ్ఞతాస్తుతులను చెల్లింపుడి.

సభ :–ఆయన కృపనిరంతరముండును.

బో :–

సర్వక్తిగల దేవాః! శ్రేయస్కరమైన ఈదానమువలన మా యాత్మల సేదదీర్చినందులకై నీకు వందనములు చెల్లించుచున్నాము. మరియు దీనివలననే నీయందు మాకు గల విశ్వాసమును మాలో ఒకరి యందోకరికుండవలసిన ప్రేమను నీ కృపనుబట్టి బలపరుచుమని నీతోను , పరిశుద్ధాత్మతోను సదా ఏకదేవుడై యుగయుగములు జీవించుచు పరిపాలించుచునుండు నీ ప్రియకుమారుడును, మీ ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా నిన్ను దేడుకొనుచున్నాము. ఆమేన్.

బో :– ప్రభువు మీలతోనుండుగాక.

సభ :–మీ యాత్మతో నుండుగాక.

బో :– మనము ప్రజభువును సన్నుతింతము.

సభ :–దేవునికి స్తోత్రము కలుగునుగాక.

## దీవెన

బో :– ప్రభువు నిన్ను ఆశీర్వదించి నిన్ను కాపాడునుగాక!

ప్రభువు నీకు తన సన్నిధి ప్రకాశింపజేసి నిన్ను కరుణించునుగాక!

ప్రభువు నీ మీద తన సన్నిధికాంతి నుదయింపజేసి నీకు సమాధానము కలుగజేయునుగ ాక.

సభ :–ఆమేన్, ఆమేన్. ఆ–మేన్.

ఆ–మేన్.

***(రా. శంకరాభరణము, తా - ఆది)***